

# మనం

## ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | సోమవారం | 19 | అక్టోబర్ | 2026 | పేజీలు : 12


### సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం

# బతుకమ్మ పండుగ

- డిఆర్డీఏ శ్రీరాం
- డిఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు
- ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ
- పెవిలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలు

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని డిఆర్డీఏ శ్రీరాం అన్నారు. తొమ్మిదవ రోజు ఆదివారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో అట్టహాసంగా, నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పెద్దఎత్తున మహిళలు, ఉద్యోగులు పాల్గొని ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమతో పూజించి మహిళలతో కలిసి మెలసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు. - ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్)

12 లో



## సూపర్ ఎల్‌నినో ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి
- తాగునీటికి ప్రాధాన్యత... యాసంగిలో వరి సాగు చేయవద్దు
- భూగర్భ జలాల పరిరక్షణకు అనుమతులు లేని బోర్లు, ఆటో స్టార్టర్ల వినియోగాన్ని అరికట్టాలి
- చెరువుల నింపుదల, త్రాగునీటి నిల్వల సంరక్షణకు ప్రాధాన్యత
- పశుగ్రాసం, పశువుల త్రాగునీటికి ఏర్పాట్లు చేయాలి
- ఎల్నినో పరిస్థితులపై ఖమ్మం, కొత్తగూడెం ఉన్నతాధికారులతో సమీక్షించిన ప్రత్యేక అధికారి

12 లో





## ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే

# ప్రజాపాలన లక్ష్యం..!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- రాష్ట్రంలో రూ. 2,500 కోట్లతో ఆలయాల అభివృద్ధి
- గోదావరి పుష్కరాల పరివాహక ప్రాంతాల భక్తి క్షేత్రాలకు రూ. 2,000 కోట్లు
- భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ. 276 కోట్లు
- బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి రూ. 354 కోట్లు మంజూరు
- రూ. 90 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం
- రూ. 44 కోట్లతో ఏన్కూర్ నుండి నాచారం వరకు రోడ్డు అభివృద్ధికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం

3 లో

ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్, ప్రణాళికా శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి ఏన్కూరు నుండి నాచారం వరకు బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. - ఖమ్మం, అక్టోబర్.18(మనం బ్యూరో)



## ఘనంగా గంగవరపు విజయ్ 27వ వర్ధంతి వేడుకలు

### ఖమ్మం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 18(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన సిపిఐ దివంగత నేత గంగవరపు విజయ్ 27వ వర్ధంతి వేడుకలను మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల సమితి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మౌలానా దండి మాట్లాడుతూ... రజాకారుల ప్రభావం బలంగా ఉండి కమ్యూనిస్టులను ఏరి వేస్తున్న తరుణంలోనూ విజయ్ చూపించిన తెగువ నేటి యువతకు ఆదర్శంగా పేర్కొన్నారు. ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల పక్షాన ఆయన చేసిన సేవలు అజరామరం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకుడు మెడకంటి చిన్న వెంకటరెడ్డి , సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బానోతు రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎడ్లపల్లి శంకరయ్య, వీరభద్రం, బుర్ర నాగేశ్వరరావు, ఉన్నం రంగారావు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఖమ్మం మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, బానోతు జగన్, బట్ట బాబు, వెన్నం భాస్కర్ గోకినపల్లి రామ్మూర్తి , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బూర మనోజ్, ఏఎస్ఎఫ్ సభ్యుడు సాయి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 18(మనం న్యూస్) :** ఏదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డులో అక్కినేపల్లి దేవయ్య చారి, రెబ్బాగొండ్ల గోపి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని పేర్కొంటూ మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు సద్దులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, షేక్ హుస్సేన్, మిర్యాల నరుణ్ తేజ్, వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, పొన్నేకంటి నరసింహారావు, గుర్రం రాకేష్ రెడ్డి, ఆలేటి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## హస్నాబాద్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### సర్పంచ్ కొవ్వూరు పద్మ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు



**తిరుమలాయపాలెం అక్టోబర్ 18 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను సర్పంచ్ కొవ్వూరు పద్మ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ చివరి రోజు సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళల ఆటపాటలతో వేడుకలు సందడిగా సాగాయి. బతుకమ్మ పండుగ ప్రాధాన్యతను చాటుతూ, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే స్ఫూర్తితో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









# రాజకీయాలకు అతీతంగా బతుకమ్మ సంబరాలు

- పల్లెపల్లెలో పూల పండుగ వైభవం.. సద్దుల బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు
- గ్రామాల్లో సర్పంచులు, ఏదులాపురంలో కౌన్సిలర్ల భాగస్వామ్యం..
- తరుణీహాట్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక వేడుకలు



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 18(మనం న్యూస్) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగిసింది. ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్లపాడు, ఆరెంపుల, కొండాపురం, పోలేపల్లి, మద్దివారిగూడెం, మంగళగూడెం, చింతపల్లి, తీర్థాల, ఆరెకోడు, యం.వి వెంకటయపాలెం ఆరెకోడు తండా, కాచిరాజుగూడెం, పొన్నెకల్ గ్రామాలతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీలోని 1 నుంచి 32 వార్డుల వరకు పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.

**గ్రామగ్రామాన సంప్రదాయ సందడి**

పల్లెపల్లెలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ గీతాలతో సందడి చేశారు. ఆటపాటలు, కోలాటాలతో పండుగ ప్రాంగణాలు కళకళలాడాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని చాటిచెప్పారు. గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్లు స్థానికంగా నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్నారు.

**తరుణీహాట్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**

దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ క్రాస్‌రోడ్డు తరుణీహాట్‌లో ప్రత్యేక బతుకమ్మ వేడుకలను నిర్వహించింది. ఈ కార్యక్రమం పూల పండుగ వైభవాన్ని ప్రతిబింబించేలా సాగింది. ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో వేడుకలు నిర్వహించబడ్డాయి.

**రాజకీయాలకు తావులేకుండా ప్రశాంతంగా వేడుకలు**

బతుకమ్మ సంబరాల్లో రాజకీయ ప్రాధాన్యాలకు తావులేకుండా సంప్రదాయాలకే పెద్దపీట వేయడం విశేషం. పార్టీలకతీతంగా మహిళలు ఒక్కచోట చేరి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నారు. సామాజిక ఐక్యత, సాంస్కృతిక సమైక్యతకు బతుకమ్మ వేడుకలు వేదికగా నిలిచాయి.

**మళ్లీ వచ్చే ఏడాది.. అదే ఉత్సాహం**

సద్దుల బతుకమ్మతో ఈ ఏడాది పూల పండుగకు తెరపడినా, పల్లెల్లో నెలకొన్న సందడి, మహిళల ఆటపాటలు, సంప్రదాయ వేడుకలు మధుర జ్ఞాపకాలుగా మిగిలాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగకు ఘనంగా వీడ్కోలు పలికిన ఆడపడుచులు వచ్చే ఏడాది మళ్లీ అదే ఉత్సాహంతో వేడుకల్లో పాల్గొనేలా సంబరాలను ముగించారు.

# దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి

**ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ : కూసుమంచి ఎస్ఐ సతీష్**



**కూసుమంచి, అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** ఖమ్మం జిల్లా ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కూసుమంచి ఎస్ఐ సతీష్ సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. పండుగ వేళ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్ ఐ సూచించారు. బెట్టింగ్‌లు, జూదం, గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, పండుగలను సంప్రదాయబద్ధంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. దసరా సెలవుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పండుగ కోసం స్వగ్రామాలకు వచ్చే యువత గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని ఎస్ ఐ సూచించారు. దసరా సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదకర ప్రాంతాల్లో ఆడుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ సతీష్ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో సంప్రదించండి డయల్ 112 అని ఎస్ఐ సతీష్ ప్రజలను కోరారు.

## సీపీఎం నేత కొమ్ము శ్రీనును పరామర్శించిన సిపిఎం నేతలు

### త్వరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్ష



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం తిరుమలాయపాలెంలోని తన స్వగృహానికి చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను సీపీఎం నాయకులు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ సిద్ధినేని కోటయ్య, డాక్టర్ భక్తినేని వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది రెంటాల ఆనంద్ తదితరులు కొమ్ము శ్రీనును పరామర్శి చారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలో చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే కొమ్ము శ్రీను త్వరగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు కూడా ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పున్నం రాజశేఖర్‌తో పాటు పోలుబోయిన ముత్తయ్య, నర్సుల వెంకటేష్, కొమ్ము రమేష్, వేమూరి గురవయ్య, సీహెచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## నాణ్యత పేరుతో విద్యను దూరం చేయకండి

### టి ఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి




**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలు అందుబాటులో ఉండాలి,అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తామనే పేరుతో ప్రభుత్వ పాఠశాలలను అందుబాటులో లేకుండా చేయడం సమంజసం కాదని నాణ్యత పేరుతో అందరికీ విద్యను దూరం చేయొద్దని కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధనలను పట్టించుకోకుండా ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానంలో భాగంగా పాఠశాలలను కుదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాఠశాలలో అవసరమైన ప్రాంతాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని ఆ పేరుతో ఉన్న పాఠశాలలను మూసివేస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. ప్రాథమిక పాఠశాలలకు మరణ శాసనంగా మారిన జీవో నెంబర్ 25న సవరించాలని ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశా లలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రధానో పాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తొలగిం చాలని బోధనేతర పనుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు అన్ని జిల్లాలకు మండలాలకు విద్యాధికారుల పోస్టుల మంజూరు చేసి భర్తీ చేయాలని కోరారు. సర్వీస్ నిబంధనల సమస్యను పరిష్కరించి ఉన్నత స్థాయి పోస్టుల పదోన్నతులకు మా ర్గం శుభం చేయాలని సూచించారు తక్షణ మే పిఆర్సి నివేదికను తెప్పించుకొని 1.7.2023 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవి ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ స్కేలను అమలు చేయాలని మోడల్ స్కూళ్లను ప్రభుత్వం పూర్తిగా తమ ఆధ్వర్యంలోకి తీసుకొని 010 పద్దు కింద ఉపాధ్యాయులందరికీ వేతనాలు అందించాలని 317 జీవోను మోడల్ స్కూల్లో అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలో పండిట్ పి ఇ టీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు అన్ని గురుకులాలకు మాదిరిగా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులాల టైం టేబుల్‌ను సవరించాలని డిమాండ్ చేశారు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయల పదోన్నతుల షెడ్యూల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పి రాజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురళి, ఎం వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షమీమ్, కోశాధికారి వల్లం కొండ రాంబాబు, కార్యదర్శులు, డి నాగేశ్వరరావు , పి సురేష్, షేక్ ఉద్దండు షరీఫ్, షేక్ యాకూబ్ పాషా రంగారావు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడిని పరామర్శించిన కందాల

### దశ దిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి



**నేలకొండపల్లి, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** నేలకొండపల్లి పట్టణ పరిధిలో ఎస్సీ బీసీ కాలనీ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ టౌన్అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి. నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన టి డి పి సీనియర్ నాయకులు గోగినేని సీతారాంబాబు తండ్రి గోగినేని కీ,శే, పుండరీకాక్షయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. దశ దిన కర్మ కార్యక్రమంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వనం బ్రహ్మయ్య, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, నంబూరు సత్యనారాయణ, కాసాని నాగేశ్వరరావు, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- రాష్ట్రంలో రూ. 2,500 కోట్లతో ఆలయాల అభివృద్ధి
- గోదావరి పుష్కరాల పరివాహక ప్రాంతాల భక్తి క్షేత్రాలకు రూ. 2,000 కోట్లు
- భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ. 276 కోట్లు
- బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి రూ. 354 కోట్లు మంజూరు
- రూ. 90 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం
- రూ. 44 కోట్లతో ఏన్కూర్ నుండి నాచారం వరకు రోడ్డు అభివృద్ధికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం





**ఖమ్మం, అక్టోబర్ 18 (మనం బ్యూరో) :** ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం. ఆర్థిక, విద్యుత్, ప్రణాళికా శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి ఏన్కురు నుండి నాచారం వరకు బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఆపదమొక్కులవాడు, అడిగిన కోరికలు తీర్చే అద్భుత వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారి రవాణా సౌకర్యార్థం బీటీ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ రహదారి నిర్మాణంతో భక్తుల రాకపోకలతో పాటు స్థానికంగా హోటళ్లు, వ్యాపారాలు పెరిగి ఆదాయ వనరులు పెంపొందుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి దాదాపు రూ. 2,500 కోట్లు వెచ్చిస్తోందన్నారు. గోదావరి పుష్కరాల నాటికి నదీ పరివాహక ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం రూ. 2,000 కోట్లు ఖర్చు చేయనున్నామని అన్నారు. చారిత్రక భద్రాచల దేవస్థాన సమగ్ర అభివృద్ధికి రూ. 276 కోట్లు కేటాయించి నిధులు మంజూరు చేశామని, పిల్లల అక్షరాభ్యాస క్షేత్రమైన బాసర దేవాలయ అభివృద్ధికి రూ. 354 కోట్లు కేటాయించామన్నారు. తెలంగాణలో కోటి 15 లక్షల కుటుంబాలు వుండగా , అందులో కోటి 6 లక్షల కుటుంబాలకు నెలకు ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 71 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామన్నారు. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, 53 లక్షల కుటుంబాలకు కరెంట్ బిల్లుల భారం తగ్గించామని డిప్యూటీ సీఎం అన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి, ఏటా రూ. 20 కోట్లు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు అందిస్తు, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, దీనికోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించిందన్నారు. ప్రతి ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండవ విడత తో మొత్తంగా 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం వేడివేడి అల్పాహారం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పాలు/రాగి జావ అందిస్తున్నామన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో పోటీపడేలా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామన్నారు. సూపర్ ఎల్నినో ప్రభావం వల్ల వర్షభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని, వచ్చే ఏడాది జూలై వరకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున, ప్రజలు, రైతులు ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. నీటి సంరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లో కళా బృందాలు, అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వచ్చే నెల నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణలో పుట్టిన ప్రతి కుటుంబానికి ధీమానిచ్చేలా ఇందిరమ్మ భీమా పథకం ను ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని, ప్రజలందరికీ దసరా, నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు మిగిల్చినప్పటికీ, కష్టకాలంలో కూడా ఆర్థిక సర్దుబాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రులు నవంబర్ 6వ తేదీ లోపు తమ ఓట్లను విధిగా నమోదు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతోందని, ప్రజలంతా ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎంపీ కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రాంత అభివృద్ధిలో రహదారుల నిర్మాణం అత్యంత కీలకమని, రహదారులు మెరుగైతే అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని అన్నారు. మారుమూల గ్రామాల వరకు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఏ ప్రాంతంలోనైనా రోడ్డు వసతి మెరుగైతే అన్ని రకాల అభివృద్ధి పనులు వేగవంతమవుతాయన్నారు. ఇది పోలీసింగ్ సేవల నిర్వహణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, బందోబస్తు చర్యలకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రాంత ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని, పెద్దఎత్తున అభివృద్ధి చేయాలని జిల్లా వాసిగా, అన్ని విషయాలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నారన్నారు. గుడికి రోడ్లు వేయాలని, ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా రూ. 43 కోట్లు మంజూరు చేసి, ఏన్కూరు నుంచి నాచారం మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు నిధులు కేటాయించిన ఘనత రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. ఏన్కూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఐటిఐ, గోడౌన్ల మంజూరుతో పాటు ఈ ప్రాంతానికి కావలసిన రోడ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. నాచారం నుండి జూలూరుపాడు వరకు రోడ్డు మంజూరు చేయాలని, ఈ రోడ్డు నిర్మాణం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలోని దాదాపు 10 మండలాలకు లింక్ కలుగుతుందని, 7 నుండి 8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని, రోడ్డు మంజూరుకు డిప్యూటీ సీఎం కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు రూ. 3.38 కోట్ల బ్యాంక్ లింకేజీ ఋణ చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు. అంతకుముందు డిప్యూటీ సీఎం అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, టీజీఎన్పిడిసీఎల్ డైరెక్టర్ మోహన్ రావు, సిఈ సురేందర్, ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, స్థానిక

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## దుర్గాదేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కందాల



**కూసుమంచి, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ వారి ఆధ్వర్యంలో అమ్మ వారి మండపం వద్ద దుర్గాదేవి విగ్రహాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాని ప్రారంభించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి. రాజుపేట గ్రామంలో రామాలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.౦



## నూతన ఎస్సై సతీష్‌ను సత్కరించిన కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు శ్రీకాంత్

**కూసుమంచి, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** కూసుమంచి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సతీష్ ని ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ జీళ్ళచెరువు గ్రామం నాయకులు, సోషల్ మీడియా మండలధ్యక్షులు బెజవాడ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సైకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## భద్రతతో ఉత్సవాలు జరుపుకోవాలి: ఎస్సై అశోక్

**ముదిగొండ, అక్టోబర్ 18(మనం న్యూస్) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలంతా ఐక్యమత్యంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ముదిగొండ సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్సై) అశోక్ పిలుపునిచ్చారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బాణాపురం బస్టాండ్ సెంటర్‌లో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం వద్దకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులను ఉద్దేశించి ఎస్సై అశోక్ మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు మండపం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం కమిటీ వాలంటీర్లు పర్యవేక్షించాలి. మైక్ సెట్లు, విద్యుత్ అలంకరణల విషయంలో షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీసు శాఖ, ప్రభుత్వ నిబంధనలకు లోబడి, నిర్దేశిత సమయాల్లోనే లౌడ్ స్పీకర్లను ఉపయోగించాలని స్పష్టం చేశారు. ఏదైనా సమస్య లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో శ్రీశ్రీశ్రీ దుర్గామాత పూజా కార్యక్రమాలు

- గౌడ్స్ ఐక్యత కమిటీ ఆధ్వర్యంలో అమ్మ భవాని స్వామి కి ప్రత్యేక పూజలు
- విజయలక్ష్మి సులోచన నాగరత్నం చేతి ల మీదగా.. ఆలయం వద్ద ఘనంగా మహా అన్నదానం



**కూసుమంచి, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా : కూసుమంచి గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గామాత గౌడ్స్ ఐక్యత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ సంవత్సర దసరా దేవీ నవరాత్రి ఉత్సవాల వేడుకల వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . అమ్మ భవాని స్వామి విజయ విజయలక్ష్మి సులోచన, నాగరత్నం ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు తో కలిసి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని పేర్కొన్నారు . ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు . అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . భక్తులు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి ఆమె కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో మంద నాగులు మంద రాంబాబు మంద శేఖర్ మంద ప్రసాద్ మంద చిన్న వెంకన్న పెద్ద వెంకన్న మంద నాగేశ్వరరావు మంద నాగరాజు, జానకిరామ్ సాయి ఉదయ్ మల్లేశం మోహన్ రావు వేదాస్, ఉపేందర్ రెడ్డి , ఉపేందర్ , నాగేంద్రప్రసాద్ కిరణ్ అమ్మ భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సుబ్లేడ్ గ్రామంలో హద్దులు దాటిన బతుకమ్మ సంబరాలు



- ఊరంతా ఒక్కటై.. ఉప్పొంగిన పూల పండుగ సంబరాలు
- సుబ్లేడ్ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి

**తిరుమలయపాలెం, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** సుబ్లేడుగ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగను గ్రామ ప్రజలు, ఆడపడు చులు కలిసికట్టుగా ఉత్సాహంగా జరుపుకు న్నారు. రంగురంగుల పూలతో అలంక రించిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, కోలా టాలతో సందడి చేస్తూ పండుగకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి దంపతులు ఈ వేడు కల్లో పాల్గొని సంబరాలను మరింత సంద డిగా మార్చారు. ఊరు, వాడ అనే తేడా లేకుండా గ్రామ ప్రజలంతా ఏకమై బతు కమ్మ వేడుకల్లో పాల్గొనడంతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆడపడు చుల అందచందాలు, రంగురంగుల పూల బతుకమ్మలు, సంప్రదాయ గీతాలతో సుబ్లేడు గ్రామం పూలవనంలా మురిసిపోయింది. నింగి నుంచి నేలకు దిగివచ్చిన గౌరమ్మ తల్లిని తలపించేలా బతుకమ్మలను కనువిందు చేశాయి. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. పూలను పూజిస్తూ.. సంప్రదాయాన్ని గౌరవిస్తూ.. ఐకమత్యాన్ని చాటుతూ సుబ్లేడు గ్రామంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా సాగాయి.



## కాకరవాయిలో ఘనంగా మహా అన్నదానం



**తిరుమలయపాలెం, అక్టోబర్ 18 ( మనం న్యూస్) :** మండలంలోని కాకరవాయి గ్రామం దుర్గా కాలనీలో శ్రీ కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి మండపం వద్ద శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నవిలే సురేష్ శర్మ భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అన్నప్రసా దాన్ని స్వీకరించారు. కాకరవాయిలో దుర్గామాత విగ్రహ దాతలైన నూనావత్ వీరయ్య--దుర్గమ్మ దంపతుల కుమారులు ఉప్పయ్య, మధు, అన్నప్రసాద దాతలు సుంకి సంగయ్య దంపతులు, అన్నవజ్జుల కశ్యప పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు

### కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, మండల కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం భక్తిభావాన్ని చాట దంతో పాటు సేవా స్ఫూర్తిని ప్రతిబింబిం చింది. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజ లందరిపై ఉండాలని, ప్రజలు సుఖసం తోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య శ్రీనివాస్, వేణుగోపాల కమిటీ చైర్మన్ గుండాల లింగయ్య, వార్డు సభ్యులు కుదుర్ల మధు, 7 వ వార్డ్ కొత్తపల్లి వసంతా రవి, ధర్మపురి నాగరాజు, బాసర ట్రిబుల్ ఐటీ కొత్తపల్లి రాములు, కాంగ్రెస్ నాయకులు మోరపాక నాగయ్య, కొత్తపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం కాంగ్రెస్‌లో వార్డు అధ్యక్షుల నియామకాలు



- మంత్రి పొంగులేటి సూచనల మేరకు అనుబంధ విభాగాలకు బాధ్యతలు
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 18(మనం న్యూస్) :** ఏదులాపురం మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు వార్డుల వారీగా అధ్యక్షులను నియమించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు పార్టీ అనుబంధ విభాగాల్లో పలువురు నాయకులకు బాధ్యతలు అప్పగించారు. వార్డుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ నియామకాలు చేపట్టారు.

**వార్డుల వారీగా అధ్యక్షులు**

1వ వార్డు – తిప్పిరెడ్డి అభినవ్ రెడ్డి, 5వ వార్డు – బొల్లికొండ వెంకన్న, 6వ వార్డు– కొర్ర మురళి, 7వ వార్డు – కర్లపూడి భద్రకాళి, 9వ వార్డు – బైరి ఉపేందర్, 11వ వార్డు –సామినేని చిన్న నాగయ్య, 12వ వార్డు – పొదిలా తిరుపతిరావు, 13వ వార్డు – కసబోయిన శ్రీనివాసరావు, 14వ వార్డు – ఎలుగోటి వెంకటేశ్వర్లు, 15వ వార్డు – బండారు శ్రీను, 16వ వార్డు – బోడపాట్ల రమేష్, 18వ వార్డు – కుర్రి దంతాల నాగరాజు, 19వ వార్డు – కుర్రి హసన్, 20వ వార్డు – రొంటీ రామకృష్ణ, 21వ వార్డు – వేముల రాంబాబు, 22వ వార్డు – ధరావత్ కీమా నాయక్, 23వ వార్డు – మారం వెంకట రామిరెడ్డి, 24వ వార్డు – బానోత్ మోహన్, 25వ వార్డు – ధరావత్ నారాయణ, 26వ వార్డు – బానోత్ సునీల్, 27వ వార్డు– సురభి సూరజ్ కిరణ్, 28వ వార్డు – సూకల రామ్మోహన్ రెడ్డి, 29వ వార్డు – మిరియాల నరన్ తేజ్, 30వ వార్డు – కొట్టం రంజిత్ రెడ్డి, 31వ వార్డు – గణపారపు వీరన్న, 32వ వార్డు – రామిశెట్టి రమేష్ నియమితులయ్యారు.

**పార్టీ అనుబంధ విభాగాల్లోనూ బాధ్యతలు**

మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి హరినాధ్ బాబు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, అజ్మీరా అశోక్ నాయక్, సురేష్ నాయక్, గరుడ రమేష్, గణపారపు వీరన్న, వెంపటి సురేష్, వెంపటి రవి తదితరులకు కీలక బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలకు వివిధ అనుబంధ విభాగాల్లో బాధ్యతలు కల్పించారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులు, బాధ్యులు వార్డుల పరిధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని నాయకత్వం సూచించింది. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్దేశించింది. నూతన నియామకాలతో మున్సిపాలిటీలో పార్టీ సంస్థాగత కార్యకలాపాలపై నాయకత్వం దృష్టి చూడాలి...

# దసరా ఉత్సవాలకు మంత్రి పొంగులేటికి ఆహ్వానం

**మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేసిన కొడాలి గోవిందరావు**



**నేలకొండపల్లి, అక్టోబర్ (మనం న్యూస్) :** నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డికి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి చిత్రంతో ముద్రించిన టీషర్టులను తుంబూరు దయాకర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొడాలి గోవిందరావు మాట్లాడుతూ.. నేలకొండపల్లిలో ప్రతి ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దసరా సందర్భంగా నేలకొండపల్లిలోని వివిధ దేవాలయాల ఉత్సవమూర్తులు జమ్మి చెట్టు వద్దకు చేరుకుంటారని, మండలంలోని నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొంటారని వివరించారు. ఈ ఉత్సవాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, యడవల్లి సైదులు, మైసా శంకర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రాయపూడి నవీన్, చిన్నంశెట్టి రాంబాబు, మారగాని అంజయ్య, కూరాకుల నాగేశ్వరరావు, తోట వాసు, కోడిరెక్క వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పెరికసింగారంలో 60 అడుగుల భారీ బతుకమ్మ

**25 ఏళ్లుగా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న జూకూరి దంపతులు**

**గతేడాది 55 అడుగులు.. ఈ ఏడాది 60 అడుగుల బతుకమ్మ**

**భారీ బతుకమ్మ కోసం సుమారు 4 క్వింటాళ్ల పూల వినియోగం**





**కూసుమంచి, అక్టోబర్ 18 ( మనం న్యూస్ ) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పెరికసింగారం గ్రామంలో వినూత్న రీతిలో జరు పుకుంటున్నారు. గ్రామానికి చెందిన జూకూరి గోపాల్‌రావు, విజయలక్ష్మి దంపతులు ఏకంగా 60 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. గత 25 ఏళ్లుగా బతుకమ్మ పండుగ సందర్భంగా భారీ బతుకమ్మలను పేర్చడం ఈ దంపతులు ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రత్యేకత చాటుకునేలా భారీ బతుకమ్మలను రూపొందిస్తున్న వీరు, గత ఏడాది 55 అడుగుల ఎత్తైన బతుకమ్మను పేర్చగా, ఈ ఏడాది మరో ఐదు అడుగులు పెంచి 60 అడుగుల ఎత్తులో తీర్చిదిద్దారు. ఈ భారీ బతుకమ్మను రూపొందించేందుకు సుమారు నాలుగు క్వింటాళ్ల పూలను సేకరించి వినియోగించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. వివిధ రంగుల పూలతో అందంగా పేర్చిన ఈ బతుకమ్మ పండుగ శోభను మరింత పెంచుతోంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పేలా జూకూరి దంపతులు పాతికేళ్లుగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఏటా భారీ బతుకమ్మను పేర్చుతూ తెలంగాణ సంస్కృతిని, పండుగ ప్రాధాన్యతను భావితరాలకు పరిచయం చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నారు. పాతికేళ్ల ఆనవాయితీ.. నాలుగు క్వింటాళ్ల పూలతో 60 అడుగుల భారీ బతుకమ్మ.. పెరికసింగారం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# మనం పాలేరు



కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## పదవి లేకున్నా ప్రజల మనిషిగా తేజావత్ సునీల్

**ఓడినా తగ్గని సేవా సంకల్పం**

**మృతుల కుటుంబాలను పరామర్శ ఆర్థిక సహాయం అందజేత**



**ముదిగొండ, అక్టోబర్ 18(మనం న్యూస్) :** ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజల మధ్యే ఉంటూ, కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తేజావత్ సునీల్ తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ప్రజాసేవ చేయడానికి పదవులు, గెలుపోటములు అడ్డంకులు కావని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవడమే తన లక్ష్యమని చాటుకుంటున్నారు. ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్సీ కాలనీకి చెందిన యర్ర చిన్న వెంకటేశ్వర్లు (యర్రయ్య), యడ్ల పాపయ్య కుటుంబాలను బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులతో కలిసి తేజావత్ సునీల్ పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. కష్టకాలంలో కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ తేజావత్ సునీల్ ప్రజలకు దూరం కాకుండా గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన ప్రజలకు సేవ చేయడం ఆపబోనని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొంటున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలోనే ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులకు భిన్నంగా, కష్టాల్లో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థికంగా చేయూతనివ్వడం ద్వారా తేజావత్ సునీల్ తన సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ఆయన అందిస్తున్న సహాయాన్ని బాణాపురం గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజలకు సేవ చేయడానికి పదవి అవసరం లేదని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పమే ముఖ్యమని ఆయన చేస్తున్న కార్యక్రమాలు చాటిచెబుతున్నాయి. ఈకార్యక్రమం మర్రికంటి కన్నయ్య, పచ్చ సీతారామయ్య ,శిల్ప బ్రహ్మం,దేవరకొండ సత్తిబాబు,మరికంటి రాంబాబు, ఇస్మాయిల్, ధరావత్ వెంకటేశ్వర్లు, నెల్లూరి నరసింహారావు, గ్రామ శాఖ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో తండ్రి మృతి..

**పాడే మోసిన చిన్నారి కూతుళ్లు.. తలకొరివి పెట్టిన కూతురు**

**నేలకొండపల్లి ఎస్సీ కాలనీలో విషాదం**



**నేలకొండపల్లి, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** కొడుకు లేని బాధ ఓ వైపు ఆ తల్లిని తీవ్రంగా బాధిస్తుంటే.. ఉన్న ఒక్కగానొక్క తండ్రిని కోల్పోయిన ఆ ఇద్దరు చిన్నారి కూతుళ్ల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. దేవుడా.. వారికేం శిక్ష వేశావయ్యా అంటూ స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. నేలకొండపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన జిల్లపల్లి విక్రమ్ (39) అనే యువకుడు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈరోజు మృతి చెందాడు. తీవ్ర విషాదంలో మునిగిపోయిన ఆ కుటుంబంలో కనీసం పాడే మోసేందుకు మగదిక్కు కూడా లేకపోవడంతో.. కడసారి చూపుగా మా నాన్న రాని లోకాలకు వెళ్లిపోయాడా అంటూ విలపిస్తూ ఆ చిన్నారి కూతుళ్లే తమ తండ్రి పార్థివదేహానికి పాడే మోశారు. ఈ హృదయ విదారక దృశ్యం స్థానికులందరినీ కంటతడి పెట్టించింది.



# సాయిబాబా ఆలయ ఆస్తులపై వివాదం..

- గోశాల స్థలంపై ఆరోపణలు!
- ఆలయ భూముల రికార్డులపై సమగ్ర విచారణ చేపట్టాలని భక్తులు, స్థానికుల డిమాండ్
- ఆలయ ఆస్తులను పరిరక్షించాలి.. అధికారులు స్పందించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరిక



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 18 మనం న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయానికి సంబంధించిన ఆస్తుల వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆలయానికి చెందిన సుమారు 500 గజాల స్థలంతో పాటు, గోశాల కోసం వినియోగిస్తున్న స్థలంపై వివాదం నెలకొందని స్థానికులు, సాయిబాబా భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత అధికారులు జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

**గోశాల స్థలంపై ఏం జరుగుతోంది?**

ఆలయానికి సంబంధించిన గోశాల స్థలాన్ని ఒక వ్యక్తి తన పేరు మీద నమోదు చేయించుకుని, అక్కడ కాంప్లెక్స్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో సమర్పించినట్లు చెబుతున్న పత్రాలు, భూమి యాజమాన్య వివరాలను అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, స్థలానికి సంబంధించిన అసలు యాజమాన్య హక్కులు, రికార్డుల స్థితిగతులపై అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది.

**ఆలయ ఆస్తులను కాపాడాలి**

ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికులు ఈ వ్యవహారంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, తమ ఆందోళనలను సంబంధిత వ్యక్తి పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఆలయానికి చెందిన భూములు, గోశాల స్థలాన్ని పరిరక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పాత భూమి రికార్డులు, యాజమాన్య పత్రాలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వివరాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

**గత హత్య ఘటనపైనా స్పష్టత ఇవ్వాలి**

ఇదే ఆలయానికి సంబంధించిన గత హత్య ఘటనపై కూడా స్థానికులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఆ కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి, అధికారికంగా వెల్లడించిన వివరాలపై పోలీసులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.



అయితే, భూముల వివాదానికి, గత హత్య ఘటనకు మధ్య సంబంధం ఉందని నిర్ధారించే ఆధారాలు ప్రస్తుతం అందుబాటులో లేవు. ఈ రెండు అంశాలపై సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**అధికారుల విచారణకు డిమాండ్**

సాయిబాబా ఆలయానికి సంబంధించిన ఆస్తుల వివరాలను పరిశీలించి, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలపై మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించి, భూమి రికార్డులను తనిఖీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలయ ఆస్తులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల వివరణ, భూమి రికార్డుల పరిశీలన అనంతరమే వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# గద్దె మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారె

- నారాయణపురం ఆలయంలో ప్రత్యేక పూజలు



**అశ్వారావుపేట, అక్టోబర్ 18(మనం న్యూస్ ):** అశ్వారావుపేట మండలం నారాయణపురం లో కొలువుదీరిన గద్దె మహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి, అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ప్రమోద్, సర్పంచ్ మడకం కుమారి, ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నంశెట్టి నాగేంద్ర కుమార్, పసుపులేటి నరేష్, చందా రామారావు, సవరం సుబ్బారావు, పసుపులేటి కొండయ్య, వార్డ్ సభ్యు లు, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి
- అదనపు ఎస్ఐ దేవ్ సింగ్



**అశ్వారావుపేట, అక్టోబర్ 18(మనం న్యూస్) :** మండల పరిధిలో ప్రజలకు అశ్వారావుపేట పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, నకిలీ లింకులు, యూపీఐ లావాదేవీలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్ఐ దేవ్ సింగ్ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు అడిగినా, బహుమతులు వచ్చాయని నమ్మించినా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరితోనూ ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలను పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు కోల్పోకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అదనపు ఎస్ఐ దేవ్ సింగ్ తెలిపారు.

## అహలే సున్నత్వల్ జమాత్ ఆధ్వర్యంలో

# ఘనంగా గ్యార్వీ వేడుకలు



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 18 (మనం న్యూస్) :** అహలే సున్నత్వల్ జమాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని జామియా మసీదులో గ్యార్వీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అనంతరం అన్నవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మత సామరస్యం, సోదరభావం, సేవాభావాన్ని చాటేలా ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఆళ్ల మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, అన్నవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జమాత్ కమిటీ గౌరవ ఛైర్మన్ ఎం.ఏ. రజాక్, ఛైర్మన్ మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ఉపాధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ, అధ్యక్షుడు మహమ్మద్ యూసుఫ్, ఉపాధ్యక్షుడు షేక్ యఖూబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సైన్ ఖాన్, కోశాధికారి సయ్యద్ యఖూబ్ ఉద్దీన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ అన్వర్ పాషా, అధికార ప్రతినిధి న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా, నిర్వహణ కార్యదర్శి షేక్ నయీం చిష్తీ, మదీన అక్తర్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్తగూడెం ముస్లిం మైనారిటీ నాయకులు, కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం నిర్వహించిన అన్నవితరణ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం



## రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్...

**భద్రాచలం, అక్టోబర్ 18 (మనం న్యూస్):** పట్టణంలో బతుకమ్మ, దసరా పండుగ లను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను ఆదివారం భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బతుకమ్మ, దసరా పండుగ ల సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే బతుకమ్మ ను, దసరా పండుగ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, బతుకమ్మ నిమజ్జనంలో ప్రజలు మద్యం (ఆల్కహాల్) సేవించి ఊరేగింపులో పాల్గొనవద్దని, అలాగే బతుకమ్మ ఊరేగింపులో ఎవరు కూడా డిజి లు పెట్టవద్దని, ప్రజలు అందరు కూడా పోలీస్ వారికీ సహకరించాలని ఈ సందర్భంగా భద్రాచలం ఇన్స్పెక్టర్ ఏస్. రాజు తెలిపినారు.

## ఎంపీ వద్దిరాజు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు బతుకమ్మ,దసరా పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర ఆదివారం రాత్రి కొత్తగూడెం, పాల్వంచ తదితర చోట్ల పలు దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు, బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన భాష,యాస నిరాధారణకు గురయ్యాయన్నారు.మహానేత కేసీఆర్ నాయకత్వాన స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత మన సంస్కృతి,సంప్రదాయాలు,భాష,యాసలకు పూర్వ వైభవం వచ్చిందని చెప్పారు.ఉమ్మడి రాష్ట్రంలో అపహాస్యానికి గురైన మన యాసను ఇప్పుడు సినిమా వాళ్లు బాగా ఉపయోగించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పువ్వులను ఆరాధించే ఈ బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.కొత్తగూడెం 7వ డివిజన్ లో,ఆ తర్వాత 45వ డివిజన్ లోని కాకతీయుల నాటి పురాతన శివాలయం వద్ద జరిగిన బతుకమ్మ సంబురాలకు ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కొబ్బరికాయ కొట్టి సంబురాలను ప్రారంభించారు, బతుకమ్మను ఎత్తుకున్నారు, ఆడబిడ్డలతో కలిసి కోలాటం ఆడారు,వారితో గొంతు కలిపి పాడారు.శివాలయం ధర్మకర్త శ్రీనివాసరావు,కార్పొరేటర్ నరేష్ తదితరులు ఎంపీ రవిచంద్రకు సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు,వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భాలలో ఎంపీ వద్దిరాజు వెంట కార్పొరేటర్లు గోవాడ గుణచరిత్,బత్తుల మధుచంద్, సింధూతపస్వి, బీఆర్ఎస్ నాయకులు భీమా శ్రీధర్,డిష్ నాయుడు,లక్కినేని సురేందర్,నవతన్,దాసరి సురేష్ యాదవ్, దుర్గాప్రసాద్, సురేష్,మున్నూరుకాపు ప్రముఖులు బాపట్ల మురళి ఉన్నారు.



## సేవా ప్రయాణంలో లయన్స్‌కు 25 అవార్డుల పంట....

### - ఖమ్మం రీజియన్‌లో అగ్రగామిగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం...
### - సమష్టి కృషితోనే ఘన విజయం: క్లబ్ ప్రతినిధులు



**భద్రాచలం, అక్టోబరు 18 (మనం న్యూస్):**నిరంతర ప్రజాసేవ, నిరుపేదల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. నల్గొండలోని లక్ష్మీ గార్డెన్స్‌లో అట్టహాసంగా జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ 320ఇ 'ఎక్సెల్' వార్షిక అవార్డుల ప్రదానోత్సవంలో భద్రాచలం క్లబ్ ఏకంగా 25 అవార్డులను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. 2025--2026 సంవత్సరానికి గాను అందించిన విశిష్ట సేవలకు గాను ఖమ్మం రీజియన్ పరిధిలోనే అత్యధిక అవార్డులు సాధించిన క్లబ్‌గా నిలిచి విశేష ప్రశంసలు అందుకుంది.

**అవార్డుల వివరాలు:**
క్లబ్ సభ్యులు వివిధ కేటగిరీల్లో ప్రతిభ కనబరిచి వ్యక్తిగత, ప్రత్యేక అవార్డులను అందుకున్నారు.
ఉత్తమ ప్రత్యేక అవార్డు.. లయన్ ఏగి సూర్యనారాయణ
ఉత్తమ జోనల్ చైర్మన్... లయన్ కురిచేటి శ్రీనివాస్
ఉత్తమ అధ్యక్షురాలు: లయన్ పి. కమలా రాజశేఖర్
ఉత్తమ కార్యదర్శి: లయన్ మోర్తాల సిద్ధారెడ్డి
ఉత్తమ కోశాధికారి: లయన్ యడ్లపల్లి రామారావు
మీల్స్ ఆన్ వీల్స్' విశిష్ట సేవా పురస్కారాలు.. లయన్ మోర్తాల సిద్ధారెడ్డి, లయన్ పవన్ గుడికందుల, లయన్ అనుగోజి నరసింహాచారి. ఉత్తమ ప్రతిభా సేవా పురస్కారాలు: లయన్ భీమవరపు వెంకటరెడ్డి, లయన్ పి. దేశప్ప, లయన్ జి. శివశంకర్, లయన్ చావ లక్ష్మీ నారాయణ.

**బాధ్యతను మరింత పెంచాయి:** ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, సభ్యుల సమష్టి కృషి, సేవా నిరతికి ఈ 25 అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు. ఆకలి తీర్చే 'మీల్స్ ఆన్ వీల్స్', పేదలకు అండగా నిలవడం, విద్య, వైద్య శిబిరాలు, సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణతో క్లబ్ ముందుకు సాగుతోందని తెలిపారు. అవార్డులు తమ బాధ్యతను మరింత పెంచాయని, ముమ్ముందు భద్రాచలం పరిసర ప్రాంతాల్లో మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఏగి సూర్యనారాయణ, కురిచేటి శ్రీనివాస్, పి. కమలా రాజశేఖర్, మోర్తాల సిద్ధారెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, పి. దేశప్ప, పవన్ గుడికందుల, అనుగోజి నరసింహాచారితో పాటు పలువురు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. క్లబ్ ఘన విజయం సాధించడం పట్ల స్థానిక ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## గోపా ఆధ్వర్యంలో గౌడ్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రదానం



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా గోపా ఆధ్వర్యంలో గౌడ్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రదానోత్సవం కార్యక్రమం ఖమ్మం నగరంలో ఉన్న లయన్స్ క్లబ్ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా పొందాలని తద్వారా పిల్లల భవిష్యత్తు కోసం కష్టాన్ని కూడా ఇష్టం చేసుకుని తీవ్రంగా శ్రమించే తల్లిదండ్రులకు మేలు చేయాలని తలంపు కలుగుతుందన్నారు. తల్లిదండ్రులకు సేవ చేసే పనిని బాధగా కాకుండా బాధ్యతా అని తెలుసుకొనే అవకాశం కలుగుతుందని, దీనివలన తల్లిదండ్రులు చివరి దశలో కూడా పిల్లలను ఆశీర్వదిస్తారని ఇవన్నీ జరగాలంటే విజ్ఞానంతో పాటు సంస్కారం కూడా చాలా అవసరం అని బోధించారు. వచ్చే సంవత్సరానికి ఖమ్మం జిల్లా గోపా ఆధ్వర్యంలో జరగబోయే గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఖచ్చితంగా ఖమ్మంలో నిర్మిస్తున్న గౌడ్ కమ్యూనిటీ హాల్లో జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు చదువులలో రాణించాలని భవిష్యత్తులో ఉపాధి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థానం పొందాలని, విద్య ద్వారా వివేకం చైతన్యం మరియు జీవితం పై అవగాహన కలుగుతుందని అన్నారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గోపా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గోపా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిరంతరంగా నిర్విరామంగా జరుగుతున్నాయని, విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కనబరిచి ఉన్నత స్థానాలు పొందాలని తామంతా గ్రామీణ ప్రాంతం ఉండే వచ్చామని, చదువు విషయంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలనే భేదం ఉండదని, గౌడ్ విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో లక్ష్యం వైపు సాగాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గోపా ద్వారా ప్రతి సంవత్సరం గౌడ్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని తద్వారా విద్యార్థిని విద్యార్థులు చదువులలో నైతిక మద్దతు ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుని ఇష్టంతో చదువుకోవాలని తద్వారా జ్ఞానం పొంది కార్యాచరణ కోసం పనిచేసే వివేకం వస్తుందని సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందని తద్వారా భవిష్యత్తుకు మంచి పునాది పడుతుందని అన్నారు. ఉపశమనం అందించిన వారు అవుతారని తెలియజేశారు. ఖమ్మం జిల్లా గోపా కోశాధికారి గండు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువులలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘంనాయకులు అమరగాని వెంకన్న గౌడ్, అడ్వకేట్స్ బిచ్చాల తిరుమల్ రావు గౌడ్ , నల్లమాస కృష్ణ గౌడ్,తెలంగాణ రాష్ట్ర గౌపా ఉపాధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, ఖమ్మం జిల్లా తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, కట్టెకోల వెంకన్న గౌడ్, చిత్తలూరి నరసయ్య గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, పోలంపల్లి నాగరాజుగౌడ్, మాదా శ్రీరాములు గౌడ్, పుల్లయ్య గౌడ్, బోడపట్ల సుదర్శన్ గౌడ్, డాక్టర్ శివాజీ గౌడ్, డాక్టర్ గోపగాని శ్ సురేందర్ గౌడ్, ఖమ్మం గోపా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ బొల్లికొండ దర్గయ్య గౌడ్, మారగని నారాయణ గౌడ్, టేకుమట్ల హుస్సేన్ గౌడ్, తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కొండి కుమారస్వామి గౌడ్, గొల్లపల్లి రత్నం గౌడ్, కొత్త వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యం రామకృష్ణ గౌడ్, పామర్తి నాగేశ్వరావు గౌడ్, మంద ప్రసాద్ గౌడ్, బొమ్మకంటి రామకృష్ణ గౌడ్ తదితరులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..

**ఆడిపాడిన మహిళలు**

**తాలిపేరు నదిలో నిమజ్జనం**





**చర్ల, అక్టోబర్ 18 (మనం న్యూస్):** బతుకమ్మ సంబరాల ముగింపు వేడుకగా తొమ్మిదో రోజైన సద్దుల బతుకమ్మ పండుగను చర్ల మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడిపాడిన బతుకమ్మ సంబరాలకు శనివారం ముగింపు పలికారు. మహిళలు తెల్లవారుజాము నుండే రంగురంగుల పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చారు. ఐదు రకాల సద్దులు – పెరుగన్నం, పులిహోర, నిమ్మకాయ పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం వండి బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించారు. సాయంత్రం తేగడ వద్ద గల తాలిపేరు నదిలో నిమజ్జనం వేసేందుకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ వందలాది మంది మహిళలు తమ బతుకమ్మలతో చేరుకున్నారు. బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ, కోలాటాలు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పోలీసులు, రెవిన్యూ, పంచాయతీల ఆధ్వర్యంలో తాలిపేరు నది వద్ద నిమజ్జన ఏర్పాట్లతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళలు ఎంతో సంతోషంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవడంతో ఆనందం వ్యక్తం చేసారు.

## దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు



**చర్ల, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా చర్లలోని శ్రీకనక దుర్గమ్మ, త్రికూట, బండాలమ్మ, శివాలయం, మొగల్లపల్లి రామాలయం, చర్లలోని అంబేద్కర్ సెంటర్, లారీ ఓనర్స్ అసోసియేషన్, సాలెబజార్, తేగడ, కుదునూరు ఆలయాలలో అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన దుర్గా దేవి రూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎరుపు రంగు చీరలో, ఎనిమిది చేతులలో ఆయుధాలు ధరించి, సింహ వాహనంపై కొలువుదీరి, రాక్షస సంహారిణిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసి భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. దుర్గా దేవిని దర్శించుకుంటే శత్రు బాధలు తొలగిపోతాయని, భయం, ఆపదలు తొలగి ధైర్యం, శక్తి లభిస్తాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తులు తెలిపారు. నవరాత్రులలో దుర్గా దేవి అలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి దుర్గా సప్తశతి పారాయణం, చండీ హోమం, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల డివిజన్ అధ్యక్షునికి ఘన సన్మానం

**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్) :** భద్రాచలం డివిజన్ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక డివిజన్ అధ్యక్షుడిగా నియమించబడిన పటేల్ వెంకటేశ్వరరావుకి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, కేవి కుమార్ రాజా, బండారు రామకృష్ణ, మేడిచర్ల కుమార్, సుందరి సురేష్, కోట రత్నాజీ, తోటమల్ల వరప్రసాద్, కణితి శ్రీను, దోమల రవికాంత్, శ్యామల తరుణ్, చల్లకోటి వాసు తదితరులు పటేల్ వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పటేల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ఉభయ జిల్లాల అధ్యక్షులు భట్టు రాజేందర్ నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వహిస్తానని పటేల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ముత్యాలమ్మ నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**– తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు**

**– వేడుకల్లో పాల్గొన్న ఏఈఓ డాక్టర్ కొమరం లక్ష్మణరావు దంపతులు**



**మణుగూరు, అక్టోబర్ 18(మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ నగర్‌లో మహిళలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. దీంతో ముత్యాలమ్మ నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు తన సతీమణితో కలిసి పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకుని, వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను వివరిస్తూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహిళలు, కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముత్యాలమ్మ నగర్‌లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పరస్పర ఆత్మీయత, ఐక్యత నడుమ సాగిన ఈ సంబరాలు స్థానికుల్లో ఆనందాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## విద్యుద్ఘాతంతో రైతు మృతి





**చర్ల, అక్టోబర్ 18:(మనం న్యూస్):** విద్యుత్ ఘాతంతో రైతు మృతి చెందిన విషాద ఘటన చర్ల మండలంలో చోటుచేసుకుంది. సికత్తిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జీపీపల్లి గ్రామానికి చెందిన పుచ్చ రమణారెడ్డి ఆదివారం ఉదయం తన పంట పొలానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. శనివారం రాత్రి వచ్చిన గాలిదుమారంతో కూడిన వర్షం కారణంగా మార్గమధ్యంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగ తగలడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అతడిని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుడు సాయి వర్ధన్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా గతంలో రమణారెడ్డి కుమారుడు కూడా విద్యుత్ షాక్తో మృతి చెందడం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. తాజాగా తండ్రి సైతం అదే తరహా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఒకే కుటుంబంలో తండ్రి, కుమారుడు విద్యుత్ ప్రమాదాలకు బలయ్యారు. ఈ ఘటనతో జీపీపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఎన్నిక



**చర్ల, అక్టోబర్ 17 (మనం న్యూస్)** తెలంగాణ మలిదశ ఉద్యమకారుల మండల సంక్షేమ సంఘం ఎన్నిక ఆదివారం చర్లలో జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా పందిళ్లపల్లి వెంకటేశ్వర్లు, గౌరవ ముఖ్య సలహాదారుడిగా మహ్మద్ పాహిం, ముఖ్య సలహాదారు: షేక్ షాజహాన్, మండల అధ్యక్షులుగా కూరపాటి వీర్రాజు, ఉపాధ్యక్షులు: వెంగల వెంకట రమణ, కోశాధికారిగా దినసరపు జయరాంరెడ్డి, ప్రచార కార్యదర్శిగా చిడెం జగదీశ్, ప్రచార కార్యదర్శిగా చెన్నం రాము, గౌరవ సలహాదారుడిగా ఏరుకొండ మురళి, సహాయ కార్యదర్శిగా సంకపాప వెంకట ప్రభాకర్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు ఉచితంగా ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఉద్యమకారులకు నెలకు రూ. 25,000 పెన్షన్ అందించాలని, ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ఆరోగ్య కార్డులు అందించి, అన్ని రకాల వ్యాధులకు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందించాలని, పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించి పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**అశ్వాపురం, అక్టోబర్ 18 ( మనం న్యూస్):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను మండలంలోని 24 గ్రామపంచాయతీలలోని మహిళలు, చిన్నారులు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. తంగేడు, గునుగు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి భక్తి పరవశంతో బతుకమ్మ పాటలు పాడుతూ, లయబద్దంగా ఆడుతూ గౌరమ్మను కొలిచారు. గత శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు, రోజుకొక పేరుతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడి , సద్దుల బతుకమ్మతో గౌరమ్మను కొలిచి, సుదీర్ఘ సమయం బతుకమ్మ పాటలతో ఆడి, పాడి సమీపంలోని చెరువులు,కుంటలు, ప్రవహించే వాగులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

మనం

# మణుగూరు
మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం - బూర్గంపాడు

## బీటీపీఎస్‌లో కార్మిక సంఘ నాయకుని దాతృత్వం

**- 25 మంది మహిళా కాంట్రాక్టు కార్మికులకు ఉచితంగా చీరలు, జాకెట్ల పంపిణీ**
**- దసరా పండుగ సందర్భంగా కొత్త జాన్‌రెడ్డి సేవా కార్యక్రమం**
**- బీటీపీఎస్‌లో మహిళా కార్మికులకు చీరలు, జాకెట్ల పంపిణీ**

**మణుగూరు, అక్టోబర్ 18(మనం న్యూస్):** భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో కార్మిక సంఘ నాయకుడు కొత్త జాన్‌రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. దసరా పండుగను పురస్కరించుకుని ఆదివారం బీటీపీఎస్‌లోని సివిల్ సర్కిల్-2లో నిర్వహించిన దుర్గమ్మ పూజ కార్యక్రమం సందర్భంగా 25 మంది మహిళా కాంట్రాక్టు కార్మికులకు ఉచితంగా చీరలు, జాకెట్లను పంపిణీ చేశారు.కార్మిక సంఘం-1535 రీజినల్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కొత్త జాన్‌రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టి మహిళా కార్మికులకు పండుగ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్కిల్-1 ఎస్ఈ రాంప్రసాద్ దంపతులు పాల్గొని మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ రాంప్రసాద్ మాట్లాడుతూ.. దసరా పండుగ వేళ మహిళా కార్మికులకు చీరలు, జాకెట్లు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపుతూ, తన వంతు



సహకారం అందిస్తున్న కొత్త జాన్‌రెడ్డి దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాసుతో పాటు పలువురు కర్మాగార ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హోదా చూసుకోలేదు.. ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చారు!

**- ఇరవెండిలో సర్పంచ్, ఉపసర్పంచ్ స్వయంగా నీటి సరఫరా**
**- సిబ్బంది అందుబాటులో లేకున్నా ప్రజల అవసరాల కోసం ముందడుగు**

**బూర్గంపాడు అక్టోబర్, 18 (మనం న్యూస్) :** ప్రజాప్రతినిధులంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలి. అందుకు భిన్నంగా కాకుండా ప్రజల అవసరాలే ముఖ్యమని భావిస్తూ ఇరవెండి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ స్వయంగా నీటి సరఫరా బాధ్యతను చేపట్టడం స్థానికంగా ప్రత్యేకంగా



నిలిచింది.గ్రామంలో నీటిని వదిలే సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో సర్పంచ్, ఉపసర్పంచ్ స్వయంగా నీటిని వదిలే బాధ్యతను నిర్వహించారు. ప్రజలకు సేవ చేయడంలో హోదా అడ్డుకాదని, అవసరమైన సమయంలో ముందుండి పనిచేయడమే నిజమైన నాయకత్వమని తమ చర్యతో చాటిచెప్పారు.గ్రామంలో ప్రజా సమస్యలను గుర్తించడం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా అందేలా చూడటం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత. ఈ నేపథ్యంలో సిబ్బంది లేకపోయినా నీటి సరఫరా నిలిచిపోకుండా వారు తీసుకున్న చొరవను పలువురు అభినందిస్తున్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండే నాయకత్వమే గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది.

## రామయ్య సన్నిధికి ఇదేనా స్వాగతం!

**- భద్రాచలం బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పక్కన బీరు సీసాలు.. చెత్తాచెదారంతో అపరిశుభ్రం**
**పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు దుర్వాసనతో ఇబ్బందులు.. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**

**బూర్గం పహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్ ) :** దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి నిత్యం భక్తులు తరలివస్తుంటారు. భద్రాచలం చేరుకునే మార్గంలో సారపాక వైపు ఉన్న బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పరిసరాల్లో పేరుకుపోయిన బీరు సీసాలు, చెత్తాచెదారం మాత్రం పారిశుద్ధ్య నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. భక్తులు, ప్రయాణికులు కొద్దిసేపు సేదతీరేందుకు ఆగే ప్రాంతం ఇలా అపరిశుభ్రంగా ఉండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది.



**చెత్తతో నిండిన పరిసరాలు**

బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పక్కన ఖాళీ బీరు సీసాలు, ఇతర వ్యర్థాలు కుప్పలుగా కనిపిస్తున్నాయి. వీటి కారణంగా పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా దుర్వాసన వెదజల్లే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. కొత్తగా నిర్మించిన బ్రిడ్జి పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండాల్సి ఉండగా, అక్కడ కనిపిస్తున్న చెత్తాచెదారం సందర్శకులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది.

**భక్తుల మనోభావాలకూ సంబంధించిన అంశమే!**

భద్రాచలం రామాలయానికి వెళ్లే మార్గంలో ఇలాంటి దృశ్యాలు కనిపించడం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనానికి వచ్చే వారు మార్గమధ్యంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలనుకున్నా, చెత్తాచెదారం, ఖాళీ మద్యం సీసాలు కనిపిస్తే అసహనం వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడుతుంది. పవిత్ర క్షేత్రానికి వెళ్లే మార్గాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా భక్తులకు గౌరవం ఇచ్చినట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

ఈ ప్రాంతంలో చెత్త పేరుకుపోకుండా నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. సంబంధిత గ్రామపంచాయతీ, పారిశుద్ధ్య సిబ్బంది పరిధిని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు, బ్రిడ్జి పరిసరాల నిర్వహణకు బాధ్యత వహించే సంబంధిత శాఖల అధికారులు కూడా తమ పరిధి మేరకు పరిశీలన చేపట్టాల్సి ఉంది.

**హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పక్కన చెత్త వేయరాదని, ఖాళీ మద్యం సీసాలు పడేయరాదని సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే చెత్త సేకరణకు ప్రత్యేక డబ్బాలు ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా వ్యర్థాలను తొలగించాలి. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా పర్యవేక్షణ పెంచాలి. పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గం పరిశుభ్రంగా ఉండటం అధికారుల బాధ్యతతోపాటు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు తిరిగి చెత్త పేరుకుపోకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని భక్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెన్సియల్ అవార్డు అందుకున్న సత్య ప్రకాష్




**అశ్వాపురం, అక్టోబర్ 18( మనం న్యూస్ ):** సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ అధ్యక్షుడు సత్య ప్రకాష్ నల్లగట్ల లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెన్షియల్ అవార్డు అందుకున్నారు. 2025--26 సంవత్సరంలో ఆయన నిర్వహించిన సేవలను గుర్తించి నల్లగొండలో శనివారం జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు.హంగర్ రిలీఫ్‌లో భాగంగా 300 రోజులకు పైగా ఉచిత అల్పాహార పంపిణీ, వైద్య పరీక్షా శిబిరాలు, నేత్ర వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, యువత అభివృద్ధి తదితర రంగాలలో 400కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ విభాగాలలో 20కి పైగా అవార్డులు సాధించి సేవా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా సత్య ప్రకాష్ మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో జోన్ చైర్మన్‌గా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ గుర్తించి బాధితుడికి అప్పగింత

**- సాంకేతికతతో ఆచూకీ.. బూర్గంపాడు పోలీసుల చొరవ**
**- పోలీస్‌స్టేషన్‌కు వచ్చేందుకు ప్రజలు భయపడొద్దు.. సమస్య ఉంటే ఫిర్యాదు చేయండి.**

**బూర్గంపహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్ ) :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి తిరిగి అందజేసి బూర్గంపాడు పోలీసులు భరోసా కల్పించారు. మండలంలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన మనోజ్ గత నెలలో మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎస్సై మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఫోన్ ఆచూకీని గుర్తించారు. కరకగూడెంలో ఉన్న ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఆదివారం బాధితుడికి అందజేశారు.



**ఫిర్యాదు చేస్తే పరిష్కారానికి అవకాశం**

విలువైన వస్తువులు పోగొట్టుకున్నప్పుడు వాటిని తిరిగి పొందలేమనే నిరాశతో పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఉండకూడదు. మొబైల్ ఫోన్ పోయినా, ఇతర వస్తువులు కనిపించకపోయినా వెంటనే పోలీసులను సంప్రదించి వివరాలు తెలియజేయాలి. పోలీస్‌స్టేషన్‌కు రావడానికి భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం పోలీసుల బాధ్యత. మనోజ్ ఫోన్‌ను గుర్తించి తిరిగి అందజేయడంతో ఎస్సై మేడ ప్రసాద్, పోలీసు సిబ్బందికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

# సూపర్ ఎల్‌నినో ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యాచరణ

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి
- త్రాగునీటికి ప్రాధాన్యత... యాసంగిలో వరి సాగు చేయవద్దు
- భూగర్భ జలాల పరిరక్షణకు అనుమతులు లేని బోర్లు, ఆటో స్టార్టర్ల వినియోగాన్ని అరికట్టాలి
- ఎల్నినో పరిస్థితులపై ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉన్నతాధికారులతో సమీక్షించిన ప్రత్యేక అధికారి

**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్) :** సూపర్ ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు రానున్న 8 నెలల్లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, విద్యుత్, సాగు నీరు, త్రాగునీరు, భూగర్భ జలాల పరిరక్షణకు పకడ్బందీ కార్యాచరణ తయారు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఏడాది వర్షపాతంతో పోల్చి ప్రస్తుత ఏడాది మండలాల వారీగా వర్షపాత వివరాలను పరిశీలించాలని, లోటు వర్షపాతం నమోదైన మండలాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూగర్భ జలాలు తగ్గుతున్న మండలాలను గుర్తించి, రానున్న రోజుల్లో వాటి పరిస్థితిపై క్రమం తప్పకుండా అంచనాలు రూపొందించాలని, ఈ వివరాలను రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రానున్న 8 నెలలకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని, అవసరమైన సహకారం కోసం ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు. సమీక్షలో చర్చించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేయ నున్నట్లు అన్నారు.

**భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు :**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో 5 మీటర్లు, ఎర్రుపాలెం మండలంలో 6.5 మీటర్లు, ఏన్కూరు, సత్తుపల్లి మండలాల్లో 5 మీటర్లకు పైగా భూగర్భ జలమట్టం తగ్గినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దమ్మపేట, అశ్వారావుపేట, కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో 10 మీటర్లకు పైగా భూగర్భ జలమట్టం తగ్గినట్లు పేర్కొన్నారు. భూగర్భ జలాలను పరిరక్షించేందుకు అనధికారికంగా బోర్లు వేయడం, నీటిని తోడుకోవడాన్ని నియంత్రించాలని, వ్యవసాయ బోర్లకు ఏర్పాటు చేసిన ఆటో స్టార్టర్లను తొలగించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల వల్ల పంపులు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, డీటీఆర్‌లపై భారం పెరిగే అవకాశం ఉన్నందున ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) రైతు వేదికల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాల వారీగా మూడు ఫేజ్‌ల విద్యుత్ సరఫరా సమయాలను ముందుగానే ప్రకటించాలని తెలిపారు. త్రాగునీటి అవసరాల కోసం మినహా కొత్త బోర్లకు అనుమతులు ఇవ్వకూడదని, బోర్లు వేసే వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని, వాల్టా చట్టాన్ని తహసీల్దార్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం ఆశించిన స్థాయిలో తగ్గలేదని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రబీ సీజన్‌లో వరి సాగు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపట్టకూడదని, రబీకి కాలువల ద్వారా నీటిని విడుదల చేయబోమని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా కూడా ఆశించిన స్థాయిలో అందక పోయే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో పండే స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించాలని, రైతులు నష్టపోకుండా ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు.

**ప్రస్తుత ఖరీఫ్ పంటల పరిరక్షణకు ప్రాధాన్యం ..**

ప్రస్తుతం సాగులో ఉన్న ఖరీఫ్ పంటలను కాపాడటం అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. ఒకటి లేదా రెండు తడులు అందిస్తే పంటను కాపాడగలిగే పరిస్థితుల్లో సమీపంలోని అన్ని నీటి వనరులను పరిశీలించి, సాధ్యమైన చోట నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. భక్త రామదాసు ప్రాజెక్టు పంపుల మరమ్మతులను వెంటనే పూర్తి చేసి, వీలైనంత త్వరగా నీటి పంపింగ్ చేయాలని సూచించారు. ప్రాజెక్టుల గేట్లు, అవసరమైన చిన్నపాటి మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వర్షాధార చెరువుల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా త్రాగునీటి అవసరాలకే వినియోగించాలని ప్రత్యేక అధికారి సూచించారు. చెరువుల్లో నీటిని నిల్వ ఉంచడం ద్వారా భూగర్భ జలమట్టం మెరుగుపడుతుందని తెలిపారు.

**రానున్న 8 నెలలకు తాగునీటి ప్రణాళిక**

రానున్న 8 నెలల త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైతే ఒకటి లేదా రెండు తడులకు మాత్రమే నీటిని విడుదల చేయాలని, ప్రస్తుత పంటలను కాపాడిన అనంతరం మిగిలిన నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచించారు. పాలేరు, వైరా రిజర్వాయర్లకు త్రాగునీటి అవసరాల కోసం ఎప్పుడు, ఎంత నీటిని విడుదల చేయాలనే అంశంపై స్పష్టమైన షెడ్యూల్ రూపొందించాలని తెలిపారు. ఐటీసీ, హెచ్‌డబ్ల్యూపీ నీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి, అవసరమైతే రేషనింగ్ విధానాన్ని అమలు చేయాలని, త్రాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

**విద్యుత్ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి**

అనధికారిక విద్యుత్ కనెక్షన్ల కారణంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) అధిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని, వాటిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఎండిపోయిన బోర్లను వినియోగించడం వల్ల కూడా విద్యుత్ వ్యవస్థపై అదనపు భారం పడుతోందని, అటువంటి పరిస్థితులను నియంత్రించాలని తెలిపారు. డీటీఆర్‌లలో సమస్యలు తలెత్తిన వెంటనే మరమ్మతులు చేపట్టి, తక్కువ ఓల్టేజీ సమస్యలు రాకుండా చూడాలని, పంటలు విద్యుత్ కొంత వల్ల ఎండిపోయే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. డీటీఆర్‌ల మరమ్మతులు, సామర్థ్య విస్తరణ పనులను సమాంతరంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల వారీగా మూడు ఫేజ్‌ల విద్యుత్ సరఫరా సమయాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, ఫీడర్లలో తక్కువ ఓల్టేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



**పశువులకు నీరు, పశుగ్రాసం**

వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశువులకు అవసరమైన నీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ప్రత్యేక అధికారి సూచించారు. గ్రామాల్లో పశువులకు నీటి తొట్లు నిర్మించేందుకు వీబీ జి రాంజీ పథకాన్ని వినియోగించుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖమ్మం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సింగరేణి, కామేపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని, మిగిలిన 16 మండలాల్లో లోటు వర్షపాతం ఉందని వివరించారు. జిల్లాలో 10 మండలాలను తీవ్ర కరువు మండలాలుగా, 7 మండలాలను సాధారణ కరువు మండలాలుగా గుర్తించినట్లు వివరించారు.

**భూగర్భ జలాల పరిస్థితి**

ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 2026 నాటికి భూగర్భ జలమట్టం 3.56 మీటర్లుగా నమోదైందని, గత ఏడాది ఇదే సమయంలో 2 మీటర్లుగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 2026లో భూగర్భ జల మట్టం 5.02 మీటర్లుగా ఉండగా, సెప్టెంబర్‌లో కురిసిన తుపాను వర్షాల కారణంగా మెరుగుదల కనిపించిందని వివరించారు. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సాగు విస్తీర్ణం 5.82 లక్షల ఎకరాలు కాగా, ఇందులో 2.41 లక్షల ఎకరాల్లో వరి, 2.35 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతున్నట్లు తెలిపారు. కల్లూరు, పెనుబల్లి, నేలకొండపల్లి, కూసుమంచి, తల్లాడ, వేంసూరు, వైరా, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ 10 మండలాల్లో 83 శాతం వరి విస్తీర్ణం ఉన్నట్లు వివరించారు. సీతారామ ఎత్తిపోతల పథకం ఏన్కూరు లింక్ కెనాల్ ద్వారా అనేక చెరువులను నింపినట్లు తెలిపారు. కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వైరా ప్రాంతాలు సీతారామ సాగర్ రాజీవ్ లింక్ కెనాల్ పరిధిలో ఉన్నట్లు వివరించారు. గోదావరి జలాల ద్వారా మొత్తం 110 చెరువులకు నీరు అందించగా, వాటిలో 101 చెరువులు పూర్తిగా, 2 చెరువులు 50 శాతం, 7 చెరువులు 75 శాతం నిండినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 244 చెరువుల్లో 125 చెరువులు 75 నుండి 100 శాతం, 49 చెరువులు 50 నుండి 75 శాతం, 35 చెరువులు 50 శాతం, మరో 35 చెరువులు 25 నుండి 50 శాతం నిండినట్లు వివరించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా మరిన్ని చెరువులను నింపేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు పరిధిలో పెండింగ్‌లో ఉన్న చెరువులను నింపేందుకు నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం పాలేరు రిజర్వాయర్‌లోని నీరు 84 రోజులకు సరిపోతుందని వివరించారు. ప్రస్తుత పంటలకు ఒకటి లేదా రెండు తడులు అందించడంతో పాటు వచ్చే వర్షాకాలం వరకు త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే నాగార్జున సాగర్ నుంచి పాలేరు రిజర్వాయర్‌ను 3 సార్లు, వైరా/లంకాసాగర్ ప్రాజెక్టును ఒకసారి నింపాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కు రానున్న 8 నెలల త్రాగునీరు అవసరాల కోసం 4.5 టీఎంసీల నీరు అవసరమని వివరించారు. గత ఏడాది 271 డీటీఆర్‌లకు మరమ్మతులు చేపట్టగా, ఈ ఏడాది ఇప్పటివరకు 341 డీటీఆర్‌లకు మరమ్మతులు చేసినట్లు వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 26.7 శాతం లోటు వర్షపాతం నమోదైందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్టోబర్ 2026లో భూగర్భ జలమట్టం 7.76 మీటర్లుగా ఉండగా, అక్టోబర్ 2025లో 5.08 మీటర్లుగా నమోదైందని గత ఏడాదితో పోలిస్తే 2.68 మీటర్ల మేర తగ్గుదల నమోదైందని వివరించారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా 24,700 ఎకరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. దుమ్ముగూడెం వద్ద 1 మీటరు ఎత్తులో ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తే 1 టీఎంసీ వరకు నీటిని నిల్వ చేసే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ఉద్యాన పంటలు ఎండిపోయే పరిస్థితి లేదని, ఖరీఫ్‌లోనూ పెద్దగా ఇబ్బందులు లేవని తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాధార పంటలు, పప్పు ధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహించాలని వివరించారు. గత ఏడాది 175 డీటీఆర్‌లకు, ఈ ఏడాది 214 డీటీఆర్‌లకు మరమ్మతులు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, ఇర్రిగేషన్, భూగర్భజల, విద్యుత్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

- డిఆర్డీఏ శ్రీరాం
- డిఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు
- ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ
- పెవిలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళలు



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్) :** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని డిఆర్డీఏ శ్రీరాం అన్నారు. తొమ్మిదవ రోజు ఆదివారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో అట్టహాసంగా, ఘనంగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో పెద్ద ఎత్తున మహిళలు, ఉద్యోగులు పాల్గొని ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి మహిళలతో కలిసి మెలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు.



తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వజనిన సమానత్వపు ఆలోచనల గుంపుచేసే గలాటా దేవాస్ పోయెట్రి

భావోద్వేగాన్ని చోదక శక్తిగా మలిచిన ఉత్తమ కవిత్వపు లక్షణాన్ని ఒడిసిపట్టిన నేర్పరి యనగందుల దేవయ్య. చెప్పాల్సింది ఇంకా ఏదో మిగిలి ఉన్నట్టుగా అనిపిస్తుంది ఆయన కవిత్వం చదివిన ప్రతిసారీ. భాషకు అతీతమైన అక్షరాలకు లొంగని భావాల హోరు కనిపిస్తుంది. తన సహజమైన ప్రతిభకు సముద్రమంత విస్తారమైన పఠనాశక్తి, అనుభవాల జోడింపు, గంభీరమైన భావాల మేళవింపుల ద్వారా వచ్చిన వ్యుత్పత్తి, అనేక సార్లు అభ్యసనం చేయగల ఓపిక దేవయ్యను ఉత్తమ కవిత్వం రాసేలా తీర్చిదిద్దింది. ఊరు చెప్పే బాల్యం తాలూకూ నోస్టాల్జియా ఒకటేమిటి అన్నీ ఉన్నాయి. సాహితీలోకంలో తనదైన ప్రత్యేక గొంతుకగా దూసుకొచ్చి పది కాలాల పాటు నిలబడగల సత్తా ఉన్న కవిత్వాన్ని కురిపిస్తున్నాడు.

**అక్షరాలే కదా నాకున్న**
**ఆయుధాలు**
**ఈ ప్రపంచ క్షేత్రమంతా**
**నాటుతాను..**

తన లక్ష్యాన్ని స్పష్టంగా ఏ అరమరికలూ లేకుండా ప్రకటించుకున్న సాహసి దేవయ్య. కాలం తీసుకొచ్చే నిస్సహాయతల మూలుగులు, హోరుగాలుల శబ్ద తరంగాలు, మెరుపుల భీకరాలు కలగలిపిన కవిత్వం రాయడం అంత సులువైన విషయం కాదు. దానికెంతో పరిశ్రమ కావాలి. దాన్ని సునాయసంగా పట్టుకున్న దేవయ్య కవిత్వంలో మానవీయస్పర్శ, తన చుట్టూ అలముకున్న వేధనల తాలూకు లోతులు అక్షరాలుగా ఒదిగిపోయాయి.

ఊరి అమాయకత్వం, నిస్వార్థ ఆలోచనలను నింపుకున్న పట్టణ వయ్యారితనం, సత్యాన్ని ఆవిష్కరించగల అక్షరాల సమాహారమే దేవయ్య కవిత్వంగా అయ్యింది. ఒక్కోసారి ఈయన అక్షరాలతో సహచర్యం చేయడం అంటే నిప్పును కౌగిలించుకోవడమే. అనుభవ పూర్వక ప్రకటనాధార, తీపి జ్ఞాపకపు పుష్పకాలు, ప్రతీకలు, పదచిత్రాలు, భావచిత్రాలు, అలంకారిక భూషణాల వ్యసనం అంటని సాంబమూర్తిలా ఊంటాడు.'అక్షరాలను తడమని రోజు, పలకని రోజు, కలవరింతల కాలాన్ని కౌగిలించుకోని రోజొకటుంటందా ఈయన జీవితంలో?' అన్న సందేహం కలుగుతుంది తన జీవితాన్ని దగ్గరగా పరిశీలిస్తే. మనిషి చుట్టూ మొలిచిన మానవత్వాల పరిమళాన్ని అనుభవంతో జోడించి, తిరిగి మన అనుభవంలోకి తీసుకురావడం ద్వారా మంచి కవిత్వపు భావనను కల్పిస్తాయి ఈయన కవితలు.

**నాన్న మీరు నడిచిన దారులలో**
**మీ జ్ఞాపకాల పూవులు దాడకుండా**
**కన్నీళ్ళతో తడుపుకుంటున్నాం**

అత్యంత సున్నిత మనస్కుడిగా కనిపిస్తాడు. తనను తాను దీపంగా వెలిగించుకుని, చీకటిని భుజంపై మోసుకుంటూ మౌనంగా రోధించే అక్షర క్రీస్తు దేవయ్య.




గాయాల సలపరింతలు, మార్కెట్ కబలించిన జీవితపు జ్ఞాపకాలు తనదైన స్పృహతో స్పృశిస్తాడు. ఈ వ్యక్తీకరణలో ఒక నూతనత్వం ఉంది. సామాన్యుల దయనీయ జీవతాలను హృద్యంగా హత్తుకునేలా రాయగలడు. మళ్లీ మళ్లీ చదువుకోదగ్గ కవితా పాదాలను చెక్కగల నేర్పరితనం ప్రదర్శిస్తాడు. అంతటితో ఆగక తమకు తాముగా తమ జీవితాలను వెలిగించుకోవడం నేర్పిస్తుంటాడు. లోకాన్ని విడిచి ఏనాడూ ఆలోచించని కవితామయ ప్రపంచంలో విహరించే ప్రజా కవిగా నిలబడ్డాడు. కొన్నిసార్లు సముద్రుడంత గంభీరతను ప్రదర్శిస్తాడు. సంఘటనల తాలూకు తీవ్రతను అక్షరీకరించేటప్పుడు సునామి అలల్లా ఘింకరిస్తుంటాడు.

**రహదారులకు సంఘీభావంగా**
**వీధులన్నీ మౌనం పాటిస్తున్నయ్**
**దేవుళ్ళు చేతులెత్తారు**
**పోలీసులు గొర్రెల**
**కాపరులయ్యారు**

\-------------

**ఇప్పుడు డాక్టర్లు మాత్రమే**
**అవతారపురుషులు**

మాయలు, మర్మాల మత్తు ఎంతోకాలం నిలవదన్న సత్యాన్ని కరోనా సాక్షిగా నినదించిన ఈ అక్షరాలు అజరామరం.

కవిత్వము హృదయ సంబంధి. అనుభూతి ప్రధానంగా సాగే కవి హృదయస్పందన. సంఘటనలను హృదయంతో దర్శించి, పూర్వపరాల లోతులను తన భావనాశక్తితో ఆవిష్కరిస్తాడు. అయితే ఆ ఆవిష్కరించడంలోని వ్యక్తీకరణ ప్రత్యేకతను ఒక్కొక్క కవి ఒక్కోరకంగా కలిగి ఉంటాడు. ఆ ప్రత్యేకతయే కొందరిని ఉత్తమ కవిగా మార్చుతుంది. కవి తన స్వీయానుభవ జీవితాన్ని భావోద్వేగాలను సమపాళ్లల్లో రంగరించి అక్షరీకరిస్తాడు. సహృదయులైన పాఠకులను ఉత్తమ కవిత్వం కదిలిస్తుంది. కవితో తాదాత్మ్యం చెందేలా చేస్తుంది. ఈ తాదాత్మ్యం చెందడం అనేది ఎంతమేరకు కలుగుతుందనే విషయమే కవిని ఉత్తమ స్థాయికి తీసుకుపోతుంది. అలాటి లక్షణమే ఈ కవిత్వానికి ఉంది.

**కప్పుకున్న జీవితపు బొంతకు**
**ఎన్నికంతలున్నాయో**
**అమాయకపు గొర్రెకేం తెలుసు**
**వేటాడే తోడేళ్ళకు తెలుసు.**

భావాల వ్యక్తీకరణ, బాధితుల పక్షాన స్పందించే గుణమే తన కవిత్వం పజాపక్షంగా మార్చాయి.

**నరహంతక మోహపు చెలిమి**
**ఏ పాపం ఎరుగని**
**పసిగందులకి ఏం తెలుసు**
**వల విసిరిన కామాధులకు**
**తెలుసు..**

సమాజంలో స్వేచ్ఛగా తిరిగే మేకవన్నెపులుల సంగతుల మోసకారితనాల్ని విప్పి చెబుతాడు.

శబ్దార్థములు కావ్య స్వరూపమని, రసధ్వని కావ్యాత్మ అని కవిత్వతత్వ వివేచకుల సిద్ధాంతము. కవిత్వ సౌందర్యమును దర్శింపజేయగల కవితా శక్తి కొందరిలోనే ఉంటుంది. ఆ కొందరే ఉత్తమ కవులు. వారి ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యసనాశక్తి పాఠకులను రంజింప చేస్తుంది. ఏ కవిత్వమయితే అర్థమును ఆశ్రయించి ఉత్తమ శబ్దమును పలికించగలదో ఆ కవిత్వం ఉత్తమ కవిత్వంగా చెప్పబడుతుంది. ఈ కవితలలో కొన్నింటిలో స్థూలంగా బయటికి కనిపించే అర్థము ఒకటి, సూక్ష్మమైన దృష్టితో పరిశీలిస్తే వేరొకటి నిక్షిప్తమై ఉన్నట్లు కనిపిస్తుంది. అంటే ఈ కవిత్వంలో ఉపయోగించబడిన ప్రత్యేక శబ్దము ద్వారా తాను ఉద్దేశించిన పరమార్థాన్ని ధ్వనిగర్భితముగా చేశాయన్నమాట. అయితే ఆ వెనుకనున్న సూక్ష్మ పరమార్థమును భావకుడైన పాఠకునికి మాత్రమే స్పృశించేలా కవిత్వపాదాలు కొనసాగాయి.

**తరగతి గది ప్రసూతి శాల లాంటిది**
**అది ఎల్లప్పుడూ జ్ఞానానికే**
**జన్మనిస్తుంది**

ఇది ఈ కవియొక్క భావనాశక్తికి నిదర్శనం. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసము అనబడే కావ్య హేతువులు మూడింటినీ సమపాళ్లలో కలిగిన కవి మాత్రమే స్పృశించగల వస్తువును ఎంచుకోవడం ద్వారా తన కాలపు కవుల్లో ప్రత్యేకంగా నిలబడ్డాడు దేవయ్య.

**ఈ సాగు ఊరకపోయేది కాదు మహాయజ్ఞం**
**దీనితో రేపటి వనాలు ఎర్రని పత్రహరితాన్ని**
**నింపుకొని నవోదయాన్ని పుష్పిస్తాయి**
**ప్రతి పసి నవ్వూ కొండ శిఖరంపై విజయకేతనమై**
**రెపరెపలాడుతుంది**

తన జీవితంలో ఎదురుపడిన అనేకానేక ధు:ఖాలను అక్షరాలుగా మలిచిండు.

కవి సంఘజీవి. తన కవిత్వం పై సమకాలీన సమాజపు ప్రభావమునుండి తప్పించుకోజాలడు. దేవయ్య కవిత్వం కూడా దీనికి అతీతం కాదు. స్థల, కాలముల నందలి రాజకీయ, సాంఘిక, ఆర్థిక ,మత పరిస్థితులు, కవి జీవిత స్థితిగతులు ఈ కవిత్వంలో కనిపిస్తాయి. ఆ విశేషాలను క్షుణ్ణంగా పరిశీలిస్తేనే మట్టి మనుషులను నమ్మిన దేవయ్య వ్యక్తిత్వం మనకు స్పష్టంగా అర్థమవుతుంది. లేకపోతే ఆయన కవిత్వంలోని ప్రత్యేకత బోధపడదు. దేవయ్య స్వీకరించిన వస్తువు విస్తృతమైనట్టిది .వైవిధ్య భరితంగా వ్యక్తీకరణ ఉండడం ద్వారా పాఠకుడ్ని ముందుకునడిపిస్తుంది. తీసుకున్న వస్తువు గురించి ఎంత చెప్పాలో అంత వరకు మాత్రమే చెప్పగలగడం దేవయ్య లోని సుగుణం.

**ఇక్కడ ఏ ఎజెండాలు లేని జెండాలు**
**యేండ్లుగా అసత్యాలై నిలబడి**
**ప్రజల జీవితాల్లో దారిద్ర్యాన్ని**
**చిలుకుతూనే ఉంటాయి...**

కవిత్వాన్ని చదివాక, అది మనలో సంఘర్షణకు కారణభూతంగా పని చేయడమే ఉత్తమ కవిత్వ లక్షణం. సమకాలీన సంఘటనలు, వాటిల్లోని బాదితుల పక్షాన గొంతెత్తుతాడు.

**ఇక్కడ పార్టీలు సంకరం చేస్తే**
**పుట్టిన కుక్కమూతి పిందెలు**
**ఖద్దరు చొక్కలై నీరాజనాలందుకుంటాయి**

జీవితంలోని బౌతిక, మానసిక సంఘర్షణల నుండి పుట్టిన తాత్వికత. ముసుగులు లేని నిజాయితీ ప్రకటన ఇది.

ఏ కవిపైనైనా పూర్వకవుల ప్రభావం ఉండటం సహజం. అదేమీ లోపం కాదు. అనుకరణ అంతకన్నా కాదు. దేవయ్య కూడ దానికేమీ అతీతుడుకాడు. అయితే ఆయన అభ్యసనా ప్రతిభతో తన తర్వాతి తరాన్ని సైతం నడిపించగల కవిత్వాన్ని రాస్తున్నాడు. శబ్దార్థ అలంకారాలను ఉంపయోగించుకోవడంలో నేర్పును చూపిస్తున్నాడు. సహజమైన ప్రతిభతో పాటు తగిన పరిశ్రమా ఉంది. కవితను నిర్మించడంలో గొప్ప నిపుణతను కలిగి ఉన్నాడు. భావనాశక్తికి సరిసమానమైన ఆవేశమును జోడించే నేర్పును ఒడిసి పట్టుకోవడం వల్ల ఎక్కువకాల గుర్తుండిపోయే కవిత్వాన్ని సృష్టించగలుగుతున్నాడు. భవిష్యత్తులో ఇంతకన్నా శక్తివంతంగా రాయగలడన్న నమ్మకాన్నిస్తుంది లావా కవితా సంపుటిలోని కవిత్వం.



-- సైదులు ఐనాల
కవి,విమర్శకులు
9948714105

## కారు ఢీకొని దంపతులకు గాయాలు

### మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘటన

**చింతకాని, అక్టోబర్ 17(మనం న్యూస్) :** చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్రోడ్డు వద్ద ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వందనం గ్రామానికి చెందిన అమర్ల పుడి ప్రకాశ్రావుకు కాలు విరగగా, ఆయన భార్య రాజామణికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. వందనం గ్రామానికి చెందిన ప్రకాశ్రావు తన భార్య రాజామణితో కలిసి నేలకొండపల్లి మండలం దాచేపల్లి గ్రామంలో జరిగే శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో ఉదయం 11:40 గంటల సమయంలో బోనకల్లు మండలం ఆళ్ల పాడు గ్రామానికి చెందిన తాటి అశోక్ కారులో బోనకల్లు నుంచి ఖమ్మం వైపు వెళ్తుండగా, మత్కేపల్లి క్రాస్రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో ప్రకాశ్రావుకు కాలు విరగగా, రాజామణికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై ప్రకాశ్రావు సోదరుడు అమర్లపూడి ఆనందరావు చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కారు నడిపిన తాటి అశ్నో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి నరేష్ తెలిపారు.



## రాపర్తి నగర్ 2 లో బతుకమ్మ సంబరాలు

సద్దుల బతుకమ్మలో మేము సైతం అంటూ వీక్షిత – రిషిక చిన్నారులు..ఎంగిలి బతుకమ్మ నుండి తొమ్మిది రోజుల పాటు సాగిన వీరి ఆటలు పాటలు తీరొక్క ముచ్చటగా ఉన్నాయి. నేడు సద్దుల బతుకమ్మ సందర్భంగా వారి ఇంటి నందు పూచిన తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆట పాటలకు బయలుదేరిన చిన్నారులు.

– ఖమ్మం, మనం న్యూస్

## విజయనగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో చివరిదైన తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని వచ్చారు . గౌరమ్మకు నువ్వులు, పెసర్లు, వేరుశెనగలు, బియ్యంతో చేసిన సత్తుపిండి, పెరుగన్నం, పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో కోలాట నృత్యాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం ప్రసాద వితరణ, బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

